

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 20 | జులై | 2023 | పేజీలు : 6


## బాధ్యతలు స్వీకరించిన అధనపు కలెక్టర్



**సూర్యాపేట జూలై 19 మనం ప్రతినిధిః** సూర్యాపేట జిల్లా అధనపు కలెక్టర్‌గా ఎ వెంకట్‌రెడ్డి బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అధనపు కలెక్టర్‌కు స్వాగతం పలికి పరిచయం చేసుకున్నారు. ఇక్కడ కొనసాగిన అధనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు బదిలీ కాగా, ఆయన స్థానంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ అర్భన్ ల్యాండ్ సీలింగ్ హైదారాబాద్‌లో కొనసాగిన వెంకట్‌రెడ్డిని పేట జిల్లాకు ప్రభుత్వం ఇటివలే బదిలీ చేసింది.

## ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలిః కలెక్టర్



**సూర్యాపేట జూలై 19 మనం ప్రతనిధిః** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే పథకాల లక్ష్యాలను అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఆ పథకాలను చేర్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యలయంలో ఏర్పాటుచేసిన బిసి, ఆర్థిక సహాయం, దళిత బంధు, రెండో విడుత గొర్రెల పంపిణి, హరిత హారం, తెలంగాణ క్రీడాప్రాంగాణాలు, దశాబ్ధి సంపద వనాలపై అధనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్, వెంకట్‌రెడ్డిలతో కలిసి సమావేశంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... బిసి రుణాలను మండలాలవారిగా నిర్ధేశించిన లక్ష్యాల మేరకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి త్వరిత గతిన ప్రతిపాధనలను అందించాలని ఆదేశించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 23374 మంది ధరఖాస్తు చేసుకోగా 17985 మంది ధరఖాస్తులను పరిశీలించినట్లు పేర్కోన్నారు. రెండోవిడుత గొర్రెల పంపిణి కొరకు 3.317 మంది గొల్లకురుమలు డిడిలు చెల్లించారని, ఇందులో 137 మందిని లబ్ధిదారులకు గొర్రెల పంపిణి చేయనున్నట్లు తెలిపారు. విటన్నింటికి సంబంధించి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హరితహారంలో భాగంగా ఏర్పాటు చేసిన దశాబ్ధి సంపద వనాలలో ఇరిగేషన్ అధికారులు పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లైయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. దళిత బంధు పర్యవేక్షణ కొరకు నియోజకవర్గాల వారిగా ప్రత్యేక అధికారులను నియమించాలని, మండలాల వారిగా కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కోన్నారు. అనంతరం తెలంగాణ క్రీడా ప్రాంగణాలు బృహత్ పల్లెపకృతి వనాలపై మండలాల వారిగా సమీక్షించారు.. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సురేష్‌కూమార్,పిడి కిరణ్‌కూమార్, డిపిఓ యాదయ్య, డిప్యూటిడిఆర్‌డిఓ పెంటయ్య, ఎంపిడిఓ, ఎంపిఓలు తదితరులు పాల్గోన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు దరఖాస్తుల స్వీకరణ



**భువనగిరి, జూలై 19(మనం న్యూస్):** ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆవిష్కరణల ద్వారా తమలోని సృజనాత్మకతను వెలికితీసే "ఇంటింటా ఇన్నోవేటర్" కార్యక్రమం ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ "ఇంటింటా ఇన్నోవేటర్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ టి ఎస్ ఐ సి వారు జిల్లాలో అన్ని రంగాలలోని ప్రజల నుండి వాట్సప్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని, గ్రామాలలో, పట్టణాలలో ఉండే అన్ని రంగాలు, వర్గాల నుండి ఆవిష్కరణలు ఆహ్వానించబడుతున్నట్లు, అంటే గ్రామీణ ఆవిష్కరణలు, విద్యార్థుల ఆవిష్కరణలు, ప్రారంభ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలలో ఆవిష్కరణలు మొదలైనవి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణ వివరాలు తెలుపాలని అన్నారు. ఆవిష్కర్త పేరు, వయస్సు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, జిల్లా, ఆవిష్కరణ పేరు, ఆవిష్కర గురించి 6 వాక్యాలు, ఆవిష్కరణకు సంబంధించిన 4 చిత్రాలు /ఫోటోలు, ఆవిష్కరణకు సంబంధించిన 2 నిమిషాల వీడియోను 9100678543 అనే నంబరుకు వాట్సప్ ద్వారా వచ్చే ఆగస్టు 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపిక అయిన ఆవిష్కరణలను జిల్లాలో ఆగస్టు 15 న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వాటిని ప్రదర్శించే అవకాశం ఉంటుందని, ఆవిష్కర్తలకు సర్టిఫికేట్ల ప్రదానంతో పాటు టి ఎస్ ఐ సి టీం ద్వారా ఉత్తమ ఆవిష్కరణలకు సాంకేతిక సహకారం కూడా అందించబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు (ఈ-జిల్లా మేనేజర్) నంబరు 7995016042 ను సంప్రదించాలని ఆమె ప్రకటనలో తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**నాగారం, జూలై19(మనం న్యూస్):** మోసపూరిత సైబర్ నేరాగాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మీసేవా కార్యాలయం వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలియని నెంబర్ల నుంచి ఫోన్ చేసి ఓటీపి చెప్పమని కోరినట్లయితే అలాంటి వారి పట్ల వెంటనే పోలీస్ కంట్రోల్ హెల్ప్‌లైన్ 1930,100 నెంబర్‌లకు సమాచారం అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఎల్లయ్యగౌడ్, అప్సర్, హుస్సేన్, వెంకన్న, బాను, చంటి,సురేష్, వెంకన్న, షరీప్, జమాల్, ఉప్పలయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

## చైర్ పర్సన్‌ను గజ మాలతో సన్మానించిన సిబ్బంది



**సూర్యాపేట టౌన్ జూలై 19 మనం న్యూస్ః** జడ్పీ చైర్ పర్సన్‌గా గుజ్జ దీపిక నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలోని పంచాయితీ రాజ్ నాలుగోవతరగతి ఉద్యోగుల సంఘం సిబ్బంది కేక్ కట్ చేసి, గజ మాలతో చైర్ పర్సన్ దంపతుల ను తెలంగాణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.... కొంతకాలం క్రితం కారుణ్య నియామకం పద్దతిలో 10 మంది అటెండర్లుగా చేరారని, వారిలో అర్హత కలిగిన అటెండర్లను త్వరలోనే ప్రమోషన్ లను ప్రకటిస్తానని, నాలుగో తరగతి ఉద్యోగులకు ఏలాంటి సహాయసహాకారాలు కావాలన్న నేరుగా తనను సంప్రదించాలని, తన అర్హతమేర సహాయం అందిస్తానని పేర్కోన్నారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్‌కు ఉద్యోగులు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ సురేష్‌కూమార్, జడ్పీటిసి రాపోలు నర్సయ్య, ఆ సంఘం అధ్యక్షుడు బొల్లంపల్లి నాగయ్య, శ్రీను, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస చారి, మధన్‌మోహన్‌రెడ్డి, విజయకూమారి, మహిబూబా, జ్యోతి, తదితరులు పాల్గోన్నారు.

# కామన్‌సివిల్ కోడ్ రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధం

## – సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్




**హుజూర్‌నగర్,జూలై19,మనంన్యూస్:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలనలో మతతత్వ విద్వేశాలు పెరిగిపోయాయని కామన్‌సివిల్ కోడ్ అమలు చేస్తామని బీజేపీ చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని లక్ష్మీనర్సింహ ఫంక్షన్ హాల్‌లో బుధవారం సీపీఐ జిల్లా సమితి రాజకీయ శిక్షణ తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ..... బీజేపీ కామన్‌సివిల్ కోడ్ చట్టం చేయడాన్ని సీపీఐ వ్యతిరేఖిస్తుందన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు మధుకర్ మాట్లాడుతూ... ప్రపంచంలో దోపిడి ఉన్నంత కాలం మార్క్సిజం ఉంటుందని సమాజంలో పేద, ధనిక, ఆర్థిక అసమానతలు లేకుండా చేయాలంటే కమ్యూనిజం వలనే సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వ రంగసంస్థలను నిర్వీర్యం చేస్తూ జాతీయ స్పంధనను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు బీజేపీ ప్రభుత్వం దోచిపెడుతుందని కామ్రెడ్ మోహన్‌రెడ్డి, నర్సింహరావులు అన్నారు. నిత్యం పేదల పక్షాన పోరాటం చేసే పార్టీ సీపీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జాతీయ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, దేవరం మల్లిశ్వరీ, పాలకూరి బాబు, ధనుంజయనాయుడు, ఉస్తేల నారాయణరెడ్డి, మండల వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, హనుమంతరావు, గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, కొప్పోజు సూర్యనారాయణ, మేకల శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత దాడులు

### – 250కేజీల బెల్లం, 5లీటర్ల నాటుసారా స్వాధీనం



**హుజూర్‌నగర్,జూలై19,మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలంలో ఎక్సైజ్ శాఖ ఆద్వర్యంలో బుధవారం విస్తృత దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ జీ. నాగార్జున్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మఠంపల్లి మండల పరిధిలోని కొత్తతండాకు చెందిన బానోత్ హుస్సేన్ తండ్రి బోధకా, బానోత్ జాను తండ్రి బోధకా అనే వ్యక్తులు జగ్గయ్యపేట నుండి 250కేజీల బెల్లం, 3లీటర్ల సారాను బజాజ్ అప్పీ ఆటోలో తరలిస్తుండగా కొత్తతండా శివారులో పట్టుకున్నామని, వీరితోపాటు బానోత్ బాల అనే వ్యక్తి ఈ ఆటోకు పైలెటింగ్ చేస్తుండగా ఆ వ్యక్తి వాహానం ఆపడానికి ప్రయతించగా ఆ వ్యక్తి బైక్ వదలి పారిపోయాడు అట్టి వాహానం నుండి 2లీటర్ల సారాబాటిల్‌ను స్వాధీనం పర్చుకోవడం జరిగింది. ఆటో, హీరోఫ్యాషన్ ప్రో వాహానాలను సీజ్ చేసినట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తలిరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు సతీష్‌రెడ్డి, వెంకన్న,దివ్య, సిబ్బంది నాగరాజు, రవి, జయరాజ్, ధనుంజయ, నాగమణిలు ఉన్నారు.

## నులిపురుగుల వ్యాధి నిర్మూలన దినోత్సవం



**హుజూర్‌నగర్,జూలై19,మనంన్యూస్:** మండల పరిధిలోని లింగగిరి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నులిపురుగుల వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల వైద్యాధికారి డా. సన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఆరోగ్యవంత మైన పిల్లల కోసం ఆల్బెండజోలు మాత్రలను వేయించాలన్నారు. ఆల్బెండజోల్ మాత్రలను మింగించడం వలన పిల్లల్లో నులిపురుగులు రాకుండా నియంత్రించవచ్చని తెలిపారు. మండల వ్యాప్తంగా 48 అంగన్వాడీ స్కూళ్లలోనూ 33ప్రభుత్వ పాఠశాలలు, 15ప్రైవేట్ పాఠశాలలు, 3జూనియర్ కళాశాల నందు 11,473మంది 1-19సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ 400ఎంజీ మాత్రలు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో పద్మ, పీహెచ్‌న్ నూర్జహాన్, హెచ్‌ఈవో ప్రభాకర్, రామకృష్ణ, శ్రీనివాస్, ఆరోగ్యసిబ్బంది, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కారించాలి: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాలునాయక్

**చింతపల్లి జూలై 19(మనం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారించేందుకు సీఎం కేసీఆర్‌ప్రభుత్వం కృషి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ డిమాండ్ చేశారు.టీపీసీసీ రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు దేవరకొండ ఆర్డీవో కార్యలయం ముందు గ్రామపంచాయతీ సిబ్బందిసమ్మెకు బుధవారం బాలునాయక్ సంఘీభావం ప్రకటించి మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా కష్టకాలంలో ప్రజలకు పంచాయతీ సిబ్బంది చేసిన సేవలు ఆమోఘమన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పీఏసీఎస్ ఛైర్మన్ జాల నరసింహరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి.సీరాజ్‌ఖాన్, చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, పట్టణాధ్యక్షుడు యూనుస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, వంకుడోత్ రమేష్‌నాయక్, గిరి యాదయ్య, మల్లేష్, నేనావత్ కుమార్ నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు శేఖర్ సాగర్, సలీం, సుభాష్ పాల్గొన్నారు.

## చిల్లంచర్ల మేఘమాల మృతికి పలువురు నివాళులు



**జాజిరెడ్డిగూడెం, జూలై19(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మినర్సింహస్వామి దేవస్థానం ఛైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్ తల్లి మేఘమాల బుధవారం మృతి చెందారు. ఈసందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జి కడియం రామచంద్రయ్య, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మి నర్సయ్య, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, కూర శంకర్, వేముల సత్తయ్య, ఇమ్మడి సోమయ్యలు వేరువేరుగా నివాళులర్పించారు.

## సంక్షేమ పథకాల్లు, హరితహారంపై కళాబృందంచే కళాప్రదర్శన



**జాజిరెడ్డిగూడెం, జూలై19(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, హరితహారం, సీజనల్ వ్యాధులపై బుధవారం జాజిరెడ్డికగూడెం మండలం గోపాల్‌రెడ్డినగర్ లో ప్రజలకు తెలంగాణ సంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు ఆధ్వర్యంలో కళాబృందంచే కళాప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, గజ్జి మంజుల, కుంద మల్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష, వంటెపాక ప్రియాంక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల పట్ల వివక్షత తగదు

### – బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్

**హుజూర్‌నగర్,జూలై19,మనంన్యూస్:** గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు బుధవారంకు 14వ రోజుకు చేరాయి. ఈ దీక్షలలో జీపీ కార్మికులకు మద్దతు ప్రకటించి మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలి

**తుంగతుర్తి, జూలై19(మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఉపాధాయయ సంఘాల పోరాట కమిటీ తుంగతుర్తి మండలశాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని రెండవ పీఆర్సీ నియమించి జూలై 1నుంచి మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. కేజీబీవీ గురుకులాల టీచర్లను రెగ్యులర్ చేయాలని ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ఉపాధ్యాయులు బదిలీల వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ రంగ సమస్యలను వెంటనే బర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మల్లెపాక రవీందర్,ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, డీటీఎఫ్ మండల అధ్యక్షుడు షేక్ ఉమర్, టీఎస్పీటీఏ మండల భాద్యులు అనుముల శ్రీనుతో పాటు ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎల్లయ్య, శ్రీనివాస్, హరీష్, రాజు, నవీన్, ప్రసాద్, మల్లయ్య, నర్సింహా, బిక్షం, ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్య వైద్యాన్ని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్ట బెట్టిన మోదీ : బి. వెంకట్

**– యువతకు ఉద్యోగాలు లేక రోడ్డున పడేసిన మోదీ సర్కార్**
**– మోదీ పాలనలో పేద, సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితి**



**నాగార్జునసాగర్ జులై 19 మనం న్యూస్ :**
భారతదేశంలో విద్య, వైద్యాన్ని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం కట్ట బెట్టిందని దాంతో అతిపెద్ద సమస్య ఏర్పడిందని సామాన్య ప్రజలపై ప్రజల జీవన విధానం దెబ్బతింటుందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ అన్నారు. నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ లోని విజయ్ విహార్ సమావేశ మందిరం లో జరిగిన వ్యవసాయ కార్మికసంఘము జాతీయ సమావేశం 2వ రోజు కొనసాగింది. అనంతరం ముగింపు కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ.. ఈ సమావేశాలకు దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలనుంచి ప్రతినిధులు హాజరయ్యారని పేద ప్రజలు ఆహార పదార్థాలను కొనితినే పరిస్థితి లేదని,దీని కారణం మోడీ ప్రభుత్వంమే నని విమర్శించారు. 9 ఏళ్ల పాలనలో మోడీ ప్రగతి తప్ప ప్రజల ప్రగతి కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం అనేక రేట్లు పెరిగిందని ఉపాధి అవకాశాలు లేక పేద ప్రజలు అల్లాడుతున్నారని వాపోయ వారు. ధరల నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఉపాధి హామీ పనులు పని దినాలను కేంద్ర ప్రభుత్వం 7 కోట్ల పని దినాలకు తగ్గించి కష్టజీవులు బడుగులు బలహీన వర్గాల ప్రజలపై ఆర్థికంగా ఇబ్బందులు గురిచేసిందిదని విమర్శించారు. తెలంగాణలో సుమారు కోటి మందికి పైగా ఉన్న ఉపాధి కార్మికులు ఏడు కోట్ల పని దినాలు తగ్గించి, ఆర్థికంగా కుటుంబాలను మోడీ చిన్నాభిన్నం చేశారని అన్నారు. మోడీ పాలన ప్రజలపై అధిక ధరలతో బడుగు,బలహీన,సామాన్య ప్రజలు జీవించలేని విధంగా మోదీ ప్రభుత్వం చేసిందని విమర్శలు చేశారు. ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీ పథకంలో ప్రవేశపెడుతున్న బడ్జెట్ను తగ్గించి పేద ప్రజల జీవన విధానం పై భారం పెంచిందని విమర్శించారు. ఉపాధి హామీ కొరకు రెండు లక్షల అరవై వేల కోట్లు కేటాయించి, ఉపాధి కార్మికులకు భృతి కల్పించాలని నాగార్జున సాగర్ లో జరిగిన జాతీయ సమావేశంలో డిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ కనీసం ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను నడిరోడ్డున పడేలా చేసిందని, విద్య,వైద్యాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి కట్టబెడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు, ప్రజలకు,అవి దూరమయ్యేలా చేసిందని అన్నారు. దేశంలో కనీస వేతన చట్ట అమలు చేయకుండా ఇష్టానుసారంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నాయని అన్నారు. దేశంలో ఎదుర్కొంటున్న సమస్యలపై సెంట్రల్ కమిటీ సమావేశంలో నాగార్జునసాగర్ వచ్చిన సందర్భం సమావేశం చర్చించడం జరిగిందని మొత్తం ఒక జాతీయ వ్యవసాయ రంగ కార్మికులు, రైతులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు, విద్యార్థులు, కూలీలు,వ్యవసాయ కూలీలు, రైతు కూలీలకు న్యాయం జరగక పెరిగి కనీసం నిత్యావసర వస్తువులు కొనలేని పరిస్థితిలో దేశ ప్రజలు ఉన్నారని దీనికి మోడీ ప్రభుత్వమే కారణమని జాతీయ కమిటీ సెంట్రల్ జాతీయ కమిటీ జరిగిన సమావేశంలో చర్చించారని తెలిపారు. రాష్ట్రము లో కేసిఆర్ ప్రభుత్వం దళితుకు 3 ఎకరాలు భూమి హామీ విఫలం అయిందని అన్నారు. ధరలు పరుగుదల నియంత్రలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోబూచులాడుతున్నాయని అన్నారు.

## శివాలయ నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం



**చింతలపాలెం, జూన్ 19 (మనం న్యూస్):** చింతలపాలెం మండల కేంద్రంలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నూతన పాలకమండలి సభ్యులతో ప్రమాణస్వీకారంలో పాల్గొని గుడి చైర్మన్ యారబోలు అంకిరెడ్డి మరియు పాలకమండ సభ్యులు కందుల వరలక్ష్మమ్మ,మాతంగి రమేష్, తోడిటి గోవింద బానోవత్ గాంధీ,లను శాలువాలతో సన్మానించిన హుజూర్నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాతనే దేవాలయాలు అభివృద్ధి చెందాయని,గత పాలకుల కాలంలో దేవాలయాలు నిర్వీర్యం లో ఉన్నాయని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాతనే అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని అన్నారు... బ్రాహ్మణులకు దీప దీప నైవేద్యాల రూపంలో జీతభత్యాలు చెల్లిస్తూ, దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు...నూతన పాలకమండ సభ్యులు దేవాలయ అభివృద్ధికి బేదాభిప్రాయం లేకుండా కృషి చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల పక్ష నాయకుల అధ్వర్యంలో ఫార్మ కంపెనీకి వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షా



**మునుగోడు జులై 19 (మనం న్యూస్):**

మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఫార్మా కంపెనీ వ్యతిరేకంగా అఖిల పక్ష నాయకుల అధ్వర్యంలో రిలే నిరాహారదీక్షా 90వ రోజుకు చేరుకుంది ఈ దీక్షా కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్ ఫార్మా వ్యతిరేక కమిటీ అధ్యక్షులు ఎంపీటీసీ భీమనపల్లి సైదులు గ్రామ వ్యతిరేక కమిటీ అధ్యక్షులు నందిపాటి వెంకన్న మునుకుంట్ల మల్లయ్య ఆకుల లింగస్వామి యాదయ్య పరమేష్ చిన్న వెంకటయ్య మల్లయ్య అంజయ్య గోపాలు వెంకన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున కొండకు సందర్శించిన కేంద్ర కమిటీ సభ్యులు

**నాగార్జునసాగర్ జులై 19 మనం న్యూస్ :**

నల్గొండ జిల్లా పెద్దవూర మండలం నాగార్జు నసాగర్ నడిబొడ్డున విజయ విహార్ లో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహాసభలు బుధవారంతో ముగిశాయి. చివరి రోజు 22 రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు నాగార్జునసాగర్ లోని లాంచ్ స్టేషన్ లో లాంచ్ పై వెళ్లి నాగార్జున కొండను సందర్శించారు. ఈ సందర్భంగా నాగార్జున కొండపై ఉన్న ఆలయాలు ఆలయాలు బౌద్ధారామాలు కన్నుల పండుగగా ఉన్నాయని కొనియాడారు దాంతో పాటుగా బుద్ధవనాలు ప్రాంతాలను సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. 22 రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు నాగార్జునసాగర్ లోని పలు ప్రాంతాలను తిలకించారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం అల్ ఇండియా అధ్యక్షులు విజయ రాఘవన్, ఆల్ ఇండియా సహాయ కార్యదర్శి శివదాసన్, ఆల్ ఇండియా సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్, కేంద్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు,సిఐటియు రాష్ట్ర నాయకులు కేవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొప్ప పద్మ, జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న చిన్న వెంకట్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్ రెడ్డి నాగిరెడ్డి,కంబాలపల్లి ఆనందు, కత్తుల లింగస్వామి, అవుత సైదయ్య, కుంకుమూరి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జపాన్ ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ వారిచే శిక్షణ పొంది సెలెక్ట్ అయ్యారు..

**నూకపంగా నాగయ్య, సుందర్ రావు**



**మాడుగుల పల్లి జులై 19 (మనం న్యూస్ ):**
జూలై 17, 18 తారీకులలో విజయవాడ పార్కు ఎన్ హెూటల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు ఇట్టి శిక్షణలో యూనియన్స్ బలోపేతం మరియు ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ ఇండస్ట్రీస్ సేఫ్టీ గురించి జపాన్ వారు శిక్షణ ఇవ్వడం జరిగింది. తదనంతరం శిక్షణ పొందిన వారికి జపాన్ వారు పరీక్షలు నిర్వహించి క్వాలిఫై అయిన వాళ్లకి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఇట్టి ట్రైనింగ్ క్లాస్ లకి తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరిని సెలెక్ట్ చేయడం జరిగింది. నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన నూకపంగా నాగయ్య , మరియు డెక్కన్ ఫ్యాక్టరీలో కార్మికుడు సుందర్ రావు సెలెక్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఎర్రగాన నాగన్న కి మరియు ఆంధ్రప్రదేశ్ ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీసా క్రాంతి కుమార్ కి ఐఎన్టియుసి అధ్యక్షుడు డాక్టర్ జి సంజీవరెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రైతులకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం: ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,జులై 19 మనం న్యూస్:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము,కాపుగల్లు నందు కోదాడ మండలం లోనే 1000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ధాన్యము గోదాము నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమము చైర్మన్ నంబూరి సూర్యం అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులు గా కోదాడ నియోజకవర్గ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు. గోదాము నిర్మాణ శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశములో శాసనసభ్యులు మాట్లాడుతూ గ్రామాలలో రైతులు వారు పండిచిన ధాన్యాన్ని గిట్టుబాటు ధర వచ్చేవరకు,దళారుల చేతులలో మోసపోకుండా గోదాములను వినియోగించుకొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి చింత కవితారెడ్డి,కాపుగల్లు గ్రామ సర్పంచ్ కాసాని వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ తొండపు సతీష్,ఏడీఏ వాసు,మాజీ ఎంపిటిసి గంటా శ్రీనివాస్ మరియు సంఘ డైరెక్టర్లు నల్లూరి రమేష్,బాలేబోయిన వెంకటేశ్వర్లు, ముత్తవరపు వీరయ్య,మల్లెల ఆదినారాయణ,మరియు ఉన్నం హనుమంతరావు,మల్లెల పుల్లయ్య,మందలపు శేషు మరియు కాపుగల్లు,రెడ్లకుంట గ్రామాల రైతులు,సంఘ సిబ్బంది తదిదరులు పాల్గొన్నారు.

## 58,59 జీవో కు సంబంధించి కొనసాగుతున్న ప్రభుత్వ గృహాల సర్వే..

**నాగార్జునసాగర్ జులై 19 మనం న్యూస్:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో ప్రభుత్వగృహాలలో, ప్రభుత్వ స్థలాలలో ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న వారికి తమ సొంత ఇంటి కలను సాకారం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 'గత మార్చిలో 58,59' జీవో ద్వారా అర్హులైన వారికి ప్రభుత్వం ఉచితంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 1800 లబ్ధిదారుల ఇండ్లు మీసేవ ద్వారా నమోదు ప్రక్రియ జరిగిందని అందులో 600 వరకు 58,59 జీవో ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని వారందరికీ రిజిస్ట్రేషన్ హక్కు పత్రాలు అందివ్వటం జరిగిందని అయితే గత ఏప్రిల్, మే 2023 న మిగిలిన లబ్ధిదారులు ఎవరైతే మీసేవ ద్వారా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకున్నారో వారికి విడతల వారీగా సర్వే నిర్వహిస్తున్నామని మండల రెవెన్యూ అధికారి సైదులు తెలిపారు. సర్వే పూర్తయిన వారికి త్వరలో ఫోన్ నెంబర్ కు మెసేజ్ వస్తుందని అపుడు మూడు విడతల వారీగా బ్యాంకు చలానా ద్వారా రుసుము చెల్లించవలసి ఉంటుందని రుసుము చెల్లించిన వారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు ఈ ఇళ్ల స్థలాలకు సంబంధించిన విషయంలో ఎటువంటి మధ్యవర్తులు, దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని పెద్దవూర మండల రెవెన్యూ అధికారి సైదులు తెలిపారు.



# నల్లగొండ నుండి మోత్కూరు కు నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలి

- బస్సు లేకపోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు, ప్రజలు త్రీవ ఇబ్బందులు పడుతున్నారు
- బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్.) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్

**మోత్కూర్ , జూలై 19 (మనం న్యూస్):** నైట్ హాల్ట్ బస్సు గతంలో నార్కట్ పల్లి నుండి మోత్కూరు కు కొనసాగి. దాదాపు ఏడాది నుంచి రద్దు కావడంతో విద్యార్థుల , ప్రజల దృష్ట్యా ఈ మేరకు ఆ బస్సు ను వెంటనే మళ్ళీ పునరుద్ధరించాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో కొత్తబస్టాండ్ లో ప్రయాణికులతో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దాదాపు రెండున్నర దశాబ్దాలుగా నాడు నార్కట్ పల్లి డిపో ఉన్న సమయంలో ప్రతి రోజు రెగ్యులర్ గా నార్కట్ పల్లి నుండి రాత్రి 8బీ15 ని..లకు బయలు దేరి మోత్కూరు కు 9బీ30 ని..లకు చేరుకునేదని. తిరిగి ఉదయం 5బీ30 ని..లకు నార్కట్ పల్లి కి వెళ్ళేదన్నారు. తద్వారా విద్యార్థులకు, ప్రయాణికులకు ఈ బస్సు ఎంతో సౌకర్యంగా ఉందేదని చెప్పారు. గత ఏడాది వరకు నడిచిన ఈ బస్సు ను నార్కట్ పల్లి డిపో ఎత్తి వేయడం వల్ల నార్కట్ పల్లి డిపో నల్లగొండ లో కలపడం వల్ల రెండున్నర దశాబ్దాల నుంచి నడుస్తున్న ఈ బస్సును రద్దు చేయడం ఆర్టీసీ అధికారులకు ఏ మాత్రం సమంజసం కాదన్నారు. ఈ బస్సు లేకపోవడం వల్ల ఉదయం 7బీ30 ని.ల వరకు ఒక్క బస్సు నార్కట్ పల్లి, నల్లగొండ కు లేదని తద్వారా మోత్కూరు ప్రజలతో, అనాజీపూరం ,పాడిచేడు, అమ్మన బోలు, పల్లెపహాడ్, అక్కేనపల్లి ప్రజలు, విద్యార్థులు, యువత త్రీవ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నార్కట్ పల్లి లో కామినేని హాస్పిటల్ ఉన్నందున్న వైద్య కోర్సులు చదివే విద్యార్థులకు ఉదయం 8 గం.లకు తరగతులు ప్రారంభమౌతున్నాయని ఈ బస్సు సౌకర్యం లేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించలేక ఉన్నత విద్యకు నోచుకోలేక పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు, విద్యార్థుల కోరిక మేరకు గతంలో మాదిరిగానే నల్లగొండ నుంచి రాత్రి 8బీ00 గం బయలు దేరినట్లతే నార్కట్ పల్లి కి 8బీ15 ని..చేరుకుంటుందని..అక్కడి నుండి మోత్కూరు కు వచ్చేసరికి 9.30 ని.వస్తుందని తెలిపారు. ఇటివల గ్రూప్ 4 పరీక్ష నల్లగొండ సెంటర్ వచ్చిన అభ్యర్థులకు అనేకమంది ఈ బస్సు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఈ సంతకాల సేకరణ"ను 4, 5 రోజుల్లో నల్లగొండ ఆర్టీసీ డి.ఎం.కు , ఆర్.ఎం.కు అందజేయనున్నట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, బయ్యని రాజు, అవిశెట్టి అవిలిమల్లు, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు సి. హెచ్.స్వామి, నర్సింహ్మా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన అడిషనల్ కలెక్టర్ ను సన్మానించిన జగిని వెంకన్న



**నల్గొండ –జులై 19 (మనం న్యూస్):** నూతన జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ జె. శ్రీనివాస్ గారిని జగిని టెక్స్‌టైల్స్ అధినేత జగిని వెంకన్న మర్యాద పూర్వకంగా కలిసి బొకే, చేనేత శాలువా తో సత్కరించారు.. ఈ సందర్భంగా జగిని సేవల గురించి, ప్రతీ సంవత్సర%శీ% చలివేంద్ర ములు,ట్రాఫిక్ బారికేడ్స్ ,మట్టి గణపతి విగ్రహంల పంపిణి, మరియు ప్రజా కార్యక్రమం ల గురించి వివరించారు... ఈ సందర్భంగా జేసీ గారు జగిని వెంకన్నను అభినందించి నారు.

## మంత్రిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సంజయ్ దాస్



**చిట్యాల, జులై 19(మనం న్యూస్ ):** సూర్యా పేట పట్టణంలో త్రివేణి ఫంక్షన్ హాల్ లో బుధవారం రాత్రి జరిగిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మ దిన వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ హాజరై మంత్రి జగదీష్ రెడ్డి కి సీఎం కేసీఆర్ తో మంత్రి ఉన్న చిత్ర పటాని బహూకరించి, వేముల వాడ రాజన్న ప్రసాదాన్ని ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు వెల్దుర్తి రాజు చారి, అరూరి కృష్ణ తదితరులు ఉన్నారు.

## పలు షాపింగ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**చిట్యాల, జులై 19(మనం న్యూస్) :** చిట్యాల పట్టణ కేంద్రంలో గుంజ వెంకటేష్ ఏర్పాటుచేసిన శ్రీ సాయి వెంకటేశ్వర ఫర్నిచర్ షాప్ ను మరియు పొద్దుటూరి శ్రీనివాస్ గుప్త పీజేఆర్ రాఖీ తయారీ కేంద్రం ప్రారంబోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మరియు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్ రెడ్డి,ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వాసికి కెమిస్ట్రీ లో డాక్టరేట్



**మిర్యాలగూడ జులై 19 (మనం న్యూస్):** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం నందిపాడుకు చెందిన కప్పల రవికుమార్ రాజస్థాన్ సన్ రైజ్ విశ్వవిధ్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. రసాయన శాస్త్ర విభాగం లోని " కార్ సూజీనిక్ డైస్ రిమోవల్ ఆఫ్ వాటర్" అనే అంశం పై చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ లభించింది. ప్రస్తుతం రవికుమార్ సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయనిక శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్నారు.

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ల పంపిణీ



**భువనగిరి ప్రతినిధి, జూలై 19 (మనం న్యూస్ ):** తెలంగాణా లో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వస్తే 500 రూపాయలకే గ్యాస్ బండ ఇస్తామని టి పి సి సి ప్రదాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆయన బుదవారం మోటకొండూరు మండలంలోని మాటూరులో ఏర్పాటు చేసిన వాటర్ క్యాన్ ల పంపిణి కార్యక్రమంలో పాల్గొని పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2లక్షల లోపు రుణమాపి ఏక కాలంలో చేస్తామని, ఇందిరమ్మ ఇండ్ల తరహాలో 5లక్షల వరకు సహాయం అందిస్తామని అన్నారు. నేను ప్రజా సేవకుడినని నాయకుడిని కాదని అన్నారు. మాటూర్ గ్రామాన్ని దత్తత తీసుకోని అభివృద్ధిలో ముందుంచుతానని అన్నారు. మాటూర్ లో గతంలో బీర్ల ఫౌండేషన్ ఆద్వర్యంలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేశామని, ప్రస్తుతం వాటర్ క్యాన్ ల పంపిణి చేస్తున్నామని అన్నారు. బిఅర్ఎస్ పార్టీ కే సీ ఆర్ చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బి అర్ ఎస్ నాయకులకు సంపాదించుకోవడంలో ఉన్న శ్రద్ధ అభివృద్ధి పై లేదన్నారు. మోటకొండూరు మండలంలో ఉన్న దళిత సోదరులకు ఎంతమందికి దళిత బంధు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఆలేరు నియోజకవర్గం లో 170 గ్రామాలకు వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేశామని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు వాటర్ క్యాన్లు కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడ ఎవరికి ఏ ఆపద వచ్చినా సేవ చేయడానికి నేను ముందున్నానని బీర్ల ఐలయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి పనులే గ్రామాల్లో ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఏ గ్రామంలో అభివృద్ధి జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు గ్రామ శాఖ అధ్యక్షులు అనంతుల లక్ష్మారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిబోయిన మల్లేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి గంగాపురం మల్లేష్, మాజీ ఎంపీపీ వీసం వెంకటేశ్వర్లు, బ్లాక్ అధ్యకులు యాదగిరి గౌడ్, ఆలేరు ఎంపీపీ అశోక్, యాదగిరిగుట్ట మాజీ టౌన్ అధ్యక్షులు గుండ్లపల్లి భరత్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్య సాగర్, సీనియర్ నాయకులు మదార్ గౌడ్, బాస్కరుని రఘునాధ రాజు, సీలా బాలకృష్ణ,కుళ్ళ నరసింహ, ఏనుగంటి శర్మ, రాజు యాదవ్, మాజి సర్పంచ్ బైరపాక యాదయ్య , బైరపాక సాయి, మహిళా అధ్యక్షురాలు ఝాన్సీ, మాటూరి బాల్ రాజు, సాపిడి ఉపెందర్, అనంతుల మదు రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు రేగు రమేష్, బండ్రు క్రాంతి, కుమారస్వామీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**త్రిపురారం, జులై 19 మనం న్యూస్ :** త్రిపురారం మండలం దుగ్గేపల్లి గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ డైరెక్టర్ గుడుకుంట్ల శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారన్న విషయాన్ని తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి కీర్తిశేషులు మేకల శ్యాంసుందర్ జ్ఞాపకార్థం గా వారి కుమారుడు మేకల వెంకట్ అతని కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆరోగ్యం తొందరగా కొలుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో కోటి మహేష్ రవి శివ శేఖర్. పాల్గొన్నారు.



## ప్రాణాయామం ధ్యానంతో పూర్తి ఆరోగ్యం చేకూరుతుంది

–మానవ మనుగడకు ప్రతిరోజు యోగాసనాలు ఎంతో ఉపయోగకరం:డాక్టర్ ప్రమీల శ్రీపతి రెడ్డి



**కోదాడ,జులై 19మనం న్యూస్:** పట్టణం నందు గల తిరుమల హాస్పిటల్ మేనేజ్ మెంట్ డాక్టర్ కాకుమాను ప్రమీల శ్రీపతి రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు స్ఫూర్తి కుటుంబం తెలంగాణ ట్రస్ట్ వారి సౌజన్యంతో ఆసన,ప్రాణామాయ,ధ్యాన,శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ముఖ్యముగా గర్భిణీ మహిళలకు సాధారణ ప్రసవం జరుగుటకు ఎంతగానో ఈ ఆసనాలు తోడ్పడుతాయని అలాగే మానసిక శారీరక దృఢత్వం తో పాటు ఆరోగ్యవంతమైన శిశువులు భావితరానికి అందించేందుకు కావాల్సిన యోగాసనాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు రక్తహీనత నివారణకు తోడ్పడే ప్రాణాయామం అలాగే బీపీ హైబీపీ నివారణకు మానసిక ఒత్తిడి అరికట్టి మానసిక ప్రశాంతత చేకూర్చుటకు ఈసాధన తోడ్పడుతుంది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రమీల శ్రీపతి రెడ్డి,డాక్టర్ సందీప్ లక్ష్మి,డాక్టర్ విజయలక్ష్మి,స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ సభ్యులు,డాక్టర్ పి విమలాదేవి,డాక్టర్ రామారావు,జిఎం నరసయ్య,యోగా ఇన్స్ట్రక్టర్ ఎస్ వాసు, గర్భిణీలు,హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ గా ఏ భాస్కర్ రావు

**భువనగిరి, జూలై 19(మనం న్యూస్)**: జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టరుగా ఏ.భాస్కర్ రావు బుధవారం ఉదయం పదవీ బాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా కలెక్టరు పమేలా సత్పతి బదిలీ అయిన జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టరు డి.శ్రీనివాసరెడ్డిని వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎ.భాస్కర్ రావు గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి ఉపేందర్ రెడ్డి, అధికారులు నూతనంగా విధులలో చేరిన జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టరును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ముదిరాజులు సద్వినియోగం చేసుకోవాలి: పాశం సంజయ్ బాబు



**ఆత్మకూర్(ఎం), జూలై 19 (మనం న్యూస్)** :రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ ల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల ఫోటోను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సొసైటీ ల చీఫ్ ప్రమోటర్ పాశం సంజయ్ బాబు అన్నారు. ఈరోజు ఆత్మకూరు లో ఉమ్మడి ఆత్మకూరు మండల మత్స్య పారిశ్రామిక సొసైటీ లతో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంజయ్ బాబు మాట్లాడుతూ ముదిరాజుల, మత్స్య కారుల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని అన్నారు. ముదిరాజుల సమస్యల్ని మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ద్వారా ప్రభుత్వం దృష్టికి, ముఖ్య మంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తోనే కేసీఆర్ ప్రభుత్వం ముదిరాజు ల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తీరు యావత్ దేశానికి ఆదర్శనీయం అన్నారు. 18 సంవత్సరాలు దాటిన అ-ర్హత వున్న ముదిరాజ్ యువతకు సొసైటీలో సభ్యత్వం కల్పిస్తూ తీసుకున్న నిర్ణయంతో అర్హత వున్న అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ సందర్భంగా సంజయ్ బాబు ను ఆత్మకూరు సొసైటీ ఆధ్వర్యం లో ఘనంగా సన్మోంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ బోయిన జాన్సీ మరియు తెలంగాణ ముదిరాజ్ మహా సభ రాష్ట్ర కార్యదర్శి పెంట నర్సింహ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు కోలుపుల హరినాథ్ ముదిరాజ్, సొసైటీల అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు ముదిరాజ్, చమకూర ఆంజనేయులు, బెదరబోయిన మల్లయ్య, నిమ్మల నర్సింహ, సరగండ్ల లక్ష్మయ్య, కాల్వల నర్సింహ,శాంమకూర నారాయణ ముదిరాజ్ ,తవిటి రాములు, తవిటి వెంకన్న, బండారు సత్యనారాయణ, గూడపురి స్వామి,బండారు కనకయ్య, తవిటి మల్లయ్య, బండారం బాలమని, తవిటి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా నమోదు పై శిక్షణ..!

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి : ఆర్ డి ఓ చెన్నయ్య

**మిర్యాలగూడ జులై 19 (మనం న్యూస్):**
మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ఓటర్ల నమోదు మార్పులు చేర్పులు, బిఎల్ఓ, ఏపిపి, తదితర విషయాలపై బూత్ లెవెల్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్ కు శిక్షణ కార్యక్రమం బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఎన్నికల సంఘ నియమావళి ప్రకారం 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని మిర్యాలగూడ ఆర్డీవో బి.చెన్నయ్య కోరారు. ఓటర్ల నమోదు పై విఆర్ఓ శిక్షణ తరగతుల ఉద్దేశించి ఆర్డీవో చెన్నయ్య మాట్లాడుతూ అ-ర్హత కలిగిన ఏ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉండడం అనేది రాజ్యాంగ విరుద్ధమని అందుకే స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్-2) ఏర్పాటు చేసి బిఎల్ఓ లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. ప్రతి బిఎల్వో మీ ప్రాంతంలో ఉన్న అన్ని విషయాలపై సమగ్రమైనటువంటి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫామ్ 6,7,8 లకు సంబంధించిన ఓటర్ల నమోదు పై అవగాహన ఏర్పరచుకొని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని ఓటర్ల జాబితాను నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ తహసిల్దార్ అనిల్ కుమార్ , రెవిన్యూ డివిజన్ కార్యాలయ సిబ్బంది కల్పన, జానీ షరీఫ్, సందీప్, సత్యనారాయణ, జమాల్ , శ్యాంసుందర్, ఎస్ఎల్ఎంటి బాలు, డిఎల్ఎంటిలు గుడిపాటి కోటయ్య, అంబటి శ్రీను, రాజు, రామచంద్రు, సైదులు, జనార్ధన్, సైదిరెడ్డి, వెంకటరెడ్డి, సూపర్వైజర్లు, బిఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.



# మోడీ హయాం లో వ్యవసాయ సంక్షోభం

- సాగు వనరుల సద్వినియోగం లో పూర్తిగా విఫలం..!
- ఏటా వేల మంది రైతుల బలవన్మరణం..!
- రైతుల రుణమాపి వెంటనే చెయ్యాలి..!
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి..!

**మిర్యాలగూడ జులై 19 (మనం న్యూస్):**
మోడీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిపోతుందనీ, సాగు వనరుల సద్వినియోగంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పంటల సాగు విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సరైన ప్రణాళిక లేకపోవడంతో ఏటా సుమారు 13వేల మంది రైతులు మరణిస్తున్నారని విమర్శించారు. సీజన్ కు ముందుగానే అధికారులతో వ్యవసాయ భూములను పరిశీలించి వాటికి అనుగుణంగా పంటలను సాగు చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని కోరారు. మార్కెట్లోకి వచ్చే కల్తీ విత్తనాలను, ఎరువులను నిర్మూలించేలా చర్యలు తీసుకుని పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని, ఎరువులపై సబ్సిడీని అందించి ఏక కాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చెయ్యాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించి ఖాళీ స్థలం ఉన్నవారికి గృహలక్ష్మి పథకం క్రింద ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ సమావేశం లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్ , గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన బిఆర్ స్ నాయకులు



**ఆత్మకూర్(ఎం), జూలై 19 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని ప్రధాన రహదారి నుండి శివాలయం వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు చాలా రోజుల నుండి చిన్నపాటి వర్షానికి కూడా ప్రయాణికులకు, గ్రామప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని స్థానిక బిఆర్ఎస్ నాయకులు గతంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ దృష్టికి తీసుకొనిపోవడం తో వారు ఆత్మకూర్ గ్రామ అభివృద్ధి ని దృష్టిలో ఉంచుకొని మెయిన్ రోడ్డు నుండి శివాలయం వరకు డబుల్ రోడ్డు మరియు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని గతం లో హామీ ఇచ్చి దానికోసం ఒక కోటి డెబ్బై తొమ్మిది లక్షలు రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దీనికి సహకరించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకరరావుకు, విద్యుత్ శాఖ మంత్రి వర్యులు జగదీశ్వర్ రెడ్డికి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డికి, ఆత్మకూర్ ఎం గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కోరే వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అజీముద్దీన్, బీసీ సెల్ అధ్యక్షులు తవిటి వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, రైతు కోఆర్డినేటర్ నాతి స్వామి గౌడ్, మండల నాయకులు ఎలిమినేటి ఎలేందర్, కొమ్మరాజుల శ్రీను, బుచ్చిరెడ్డి, మోహన్ రెడ్డి, సత్తయ్య, ఉప్పలయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాలో ఐదుగురుపై కేసు నమోదు



**నిడమనూరు – జులై 19( మనం న్యూస్ ):** అక్రమ ఇసుక రవాణాలో ఐదుగురు పై నిడమనూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. పోలీసుల వివరాల ప్రకా రం మండల పరిధిలోని వెంకటాపురం సమీపంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదుగురు వ్యక్తులను ఐదు ట్రాక్టర్లను పట్టుబడి చేశారు. పట్టుబడిన వారిలో కన్నెబోయిన రవి, రాంబాబు, కొండల్, పెద్దబోయిన లింగయ్య, వజ్జ శంకర్ ఉన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై శోభన్ బాబు తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు నిడమనూరు ఎస్సై శోభన్ బాబు అడ్డుకట్ట వేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు భద్రతా మరియు ట్రాఫిక్ నిబంధనల పట్ల పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు



**నల్గొండ, జులై 19(మనం ప్రతి నిధి ):**
జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా యస్.పి కె.అపూర్వ రావు ఐపిఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస ్టిట్యూట్ నందు నల్లగొండ పట్టణంలోని యం.వి.ఆర్ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఇంచార్జి ఆర్.ఐ సంతోష్ గారు విద్యార్థులకు వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలకు గురి కాకుండా పాటించాల్సిన నియమాల పట్ల అవగాహన పెంచుకోవాలని ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన ఉండాలని అప్పుడే ప్రమాదాలకు గురి కాకుండా ఉండవచ్చన్నని, విద్యార్థులకు రోడ్డు సంకేతాలు, లేన్ క్రమశిక్షణ, డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యత, ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ మరియు డ్రైవింగ్ నైపుణ్యాల గురించి సిమ్యులేటర్ సహాయంతో వివరించారు. ఈ కార్యక్రమంలో యస్. ఐ సంపత్,ఏ.యస్.ఐ జహంగీర్,హెడ్ కానిస్టేబుల్ కాంతారావు, కానిస్టేబుల్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు చూసుకుంటే అభివృద్ధితో గొప్ప మార్పు జరిగి ఆనందంగా ఉంది

**– మోత్కూరు మండల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్ కుమార్**



**మోత్కూర్, జూలై 19(మనం న్యూస్):** ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు చూసుకుంటే అభివృద్ధితో గొప్ప మార్పు జరిగి ఆనందంగా ఉందని తుంగతుర్తి ఎమ్మెల్యేగాదరి కిశోర్ కుమార్ అన్నారు. మోత్కూరు ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి అధ్యక్షతన బుధవారంమండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివిధ శాఖలపైసమీక్షించిన అనంతరం ఆయన మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గం లో గతంలో ఏ ఊరికి వెళ్లినా, ఏ అధికారితో మాట్లాడినా అభివృద్ధి కార్యక్రమాలైనా, సంక్షేమ పథకాల్లోనైనా ఎన్నో సమస్యలు ఉండేవని, వాటన్నింటిని అధిగమించి చేసిన అభివృద్ధి అయినా,సంక్షేమ పథకాల అమలైనా ప్రజల కళ్ల ముందు కనిపిస్తుందన్నారు. నియోజకవర్గం మొత్తం అద్దంలా మారిందని చెప్పను గాని గతంతో పోల్చితే మెరుగైన అభివృద్ధి మాత్రం జరిగిందన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ ఏర్పాటు, మండలంలో చూసినా అభివృద్ధి కనిపిస్తుందన్నారు. గ్రామాలకు, మండలాలకు రోడ్లు ఎంతో అభివృద్ధి చెందాయని, నూతనంగా మరో హైవే పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. మున్సిపాలిటీలో కూడా రోడ్డు విస్తరణకు టెండర్లు పిలిచారని, ఆ పనులు కూడా త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. సీఎం కేసీఆర్ జిల్లాకు వచ్చిన సమయంలో గ్రామాలకు రూ. 25 లక్షల నిధులు మంజూరు చేశారని, ఆ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు చేశామన్నారు. దళితబంధు పథకంలో తిరుమలగిరి మండలంలో మొత్తం లబ్ధిదారులకు దళితబంధు ఇచ్చామని, నియోజకవర్గంలో మరికొంత మంది లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి 1100 యూనిట్లు మంజూరు చేశారని, అందుకోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కూడా జరుగుతుందన్నారు. బీసీల్లో 14 కులాలతో పాటు ఎంబీసీని కూడా తీసుకుని 15 కులాల లబ్ధిదారులకు సీఎం కేసీఆర్ రూ.లక్ష లోన్ మళ్లీ చెల్లించాల్సిన అవసరం లేకుండా ఇస్తామని ప్రకటించారని, నియోజకవర్గానికి 300 మంది లబ్ధిదారులకు ఇచ్చేందుకు ఈ నెలాఖరకు వరకు ఎంపిక చేసి ఇస్తామని తెలిపారు. గృహలక్ష్మీ కింద ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇండ్లు కట్టుకోవడానికి మహిళల పేరున రూ. 3 లక్షలు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీలో కూడా యాదాద్రి జిల్లాలో 17 వేల యూనిట్లు, నల్లగొండ జిల్లాలో 35 వేలు, సూర్యాపేట జిల్లాలో 25 వేల యూనిట్లు ఇస్తారని, కొత్తగా దరఖాస్తు చేసిన వారికి కాకుండా గతంలో లిస్టుల్లో మిగిలిపోయిన లబ్ధిదారులకు ఇస్తామని తెలిపారు. అన్ని వనరులు ఉపయోగించుకుని అవకాశం ఉన్న మేరకు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని, ఇంకా ఏమైనా మిగిలిపోయిన సమస్యలు ఉన్నా వాటిని కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. దాచారం,పనకబండ పాఠశాలల్లో విద్యార్థులు ఉన్నా సరిపడా టీచర్లు లేరని, టీచర్ల సంఖ్య పెంచాలని సర్పంచులు అండెం రజిత, బత్తిని తిరుమలేష్ కోరగా సర్దుబాటు చేయాలని ఎంఈవోను ఆదేశించారు. పాలడుగు చెరువు సైడ్ వాల్ నిర్మాణానికి రూ. 1.50 లక్షలతో టెండర్ పూర్తయిన తర్వాత రద్దయ్యిందని సర్పంచ్ మరిపెల్లి యాదయ్య తెలుపగా తన ఫండ్స్ నుంచి తిరిగి మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ మారయ్య,ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, సర్పంచులు రాంపాక నాగయ్య, మరిపెల్లి యాదయ్య, పేలపూడి మధు,బత్తిని తిరుమలేష్, దండెబోయిన మల్లేష్, పైళ్ల విజయ, అండెం రజిత, ఎలుగు శోభ, ఏవో స్వప్న, హార్టికల్చర్ ఆఫీసర్ నసీమా, సీడీపీవో జ్యోత్స్న, వెటర్నరీ ఏడీ మోతీలాల్, ఏపీవో కరుణాకర్, ఏపీఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సమ్మె పోరాట ఫలితంగా సాధించుకున్న మున్సిపల్ కార్మికుల ఏరియర్స్

**– సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి**



**చండూర్ , జులై 19( మనం న్యూస్ ) :** సమ్మె పోరాట ఫలితంగా చండూర్ మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ సాధించుకున్నారని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ ను కలిసి చర్చలు జరిగిన అనంతరంవారు మాట్లాడుతూ,ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగాసకాలంలో మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ ఇవ్వకపోవడం వలన మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పట్టారని, వారి సమ్మె ఫలితమేవారి హక్కులు సాధించుకున్నారనివారు తెలిపారు. గత ఏడు రోజుల నుండి సమ్మె కొనసాగించి, నేటి నుంచి సమ్మె విరమింప చేసినామని వారు అన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవడం వల్ల 16 లక్షల 50 వేల రూపాయలు, 10 నెలల ఏరియర్స్ సాధించుకోవడం జరిగిందనివారు అన్నారు. చట్ట ప్రకారం ఆదివారం సెలవు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ తెలిపారని వారు అన్నారు. ఈ పోరాటంలోఅన్ని రాజకీయ పార్టీలుఅండగా నిలబడి ఈ సమ్మెను బలపరిచినందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామనివారు తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్మికుల 10 నెలలఏరియర్స్ కార్మికులకు వచ్చే విధంగా కృషిచేసిన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మున్సిపల్ కార్మికుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామనివారు అన్నారు. నేటి నుంచి మున్సిపల్ కార్మికులసమ్మె విరమణ చేస్తున్నట్లువారు తెలిపారు. లిఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, సిఐటియు మండల కన్వీనర్ మోగుదాల వెంకటేశం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శికత్తులలి లిసైదులు,యూనియన్లి లిఉపాధ్యక్షులులింగస్వామి,వెంకన్నలి,మున్సిపల్ యూనియన్ కార్మికులులితదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న జైవీర్‌రెడ్డి



**త్రిపురారం, జూలై 19 మనం న్యూస్:** ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు కుందూర్ జైవీర్ రెడ్డిలి ఈరోజు త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన పెద్దబోయిన నాగేందర్ 6వార్డు నెంబర్ తల్లి అయినా పెద్దబోయిన (కే"శే"కోటమ్మ)మరణించారు దశదిన కార్యక్రమంలో వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన(కే"శే"అంబటి బిక్షం) చిత్రపటానికి నివాళులర్పించారు. బిక్షం ఆకస్మికంగా చనిపోవడం చాలా బాధాకరం వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూరాలని కోరుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు వీరి వెంట మండల బాధ్యులు అనుముల శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముడిమల్ల బుచ్చిరెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి అల్లంపల్లి జానయ్య జిల్లా %ంఎ% సేల్ అధ్యక్షులుకూరపాటి సైదులు ఎంపిటిసి గట్టు యాదగిరి యువజన నాయకులు సలికంటి బాలకృష్ణ సంతోష్ భాస్కర్ గ్రామ సర్పంచ్ బాలరాణి భాయ్ రాజారామ్ సింగ్, ఉప సర్పంచ్ సింగం వెంకన్న,యూత్ అధ్యక్షులు రమేష్,నాయిని సంతోష్ మండల నాయకులు,వార్డు నెంబర్లను ఖలీల్,సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో పీర్ల పండుగ ఉత్సవాలు షురూ...

**– పీర్ల ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి**
**– ముజావర్ షేక్. సైదా**

**హుజూర్‌నగర్,జూలై19,మనంన్యూస్ :** హిందూ ముస్లీం ఐక్యతగా జరుపుకునే పీర్ల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు పట్టణంలోని పీర్ల కొట్టం బజార్ నందు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ముజావర్లు షేక్. నాగుల్‌మీరా, షేక్. సైదా, షేక్. మోయిన్‌లు తెలిపారు. 10రోజుల పాటు నిర్వహించనున్న పీర్ల ఉత్సవాలకు గాను పట్టణ ప్రముఖులకు, ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. భక్తిశ్రద్ధలతో హిందూ, ముస్లీంలు ఐక్యతగా జరుపుకునే పీర్ల పండుగ ఉత్సవాల్లో దట్టీలు, గంధం, కొబ్బరిపుడకలు, బెల్లంను కానుకలుగా భక్తులు సమర్పించనున్నారు. 21,23తేదిలలో పట్టణంలో పీర్ల ఊరేగింపు, 25న పీర్లకొట్టం వద్ద అగ్నిగుడంలో పీర్లు నడిచే కార్యక్రమం అసైద్దుల్లా హారతి కార్యక్రమం, 28, 29తేదిలలో మోహారం పీర్ల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ముజావర్లు తెలిపారు. పీర్ల ఉత్సవాల్లో కులమతాలకు అతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ముజావర్లు పిలుపునిచ్చారు.

## విద్యార్థుల సంక్షేమానికి కృషి: ఉప సర్పంచి మేతరి శోభారాణీ ఏసు



**చింతపల్లి జూలై 19(మనం న్యూస్):** విద్యార్థుల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని ఉప సర్పంచి మేతరి శోభారాణీ ఏసు అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం తక్కళ్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలచెందిన విద్యార్థులకు సొంత డబ్బులు రూ.10000లతో విద్యార్థులు బుట్లు, టై, పాఠ్యపుస్తకాలు బుధవారం ఉచితంగా అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ..... .సీఎం కేసీఆర్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులఉజ్వల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యనందించడం జరుగుతుందన్నారు. ఆధ్యాపకులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని ఉత్తమ ఫలితాల సాధన కోసం విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సర్పంచి ముద్దం సత్తమ్మ పాల్గొని విద్యార్థుల భవిష్యత్తు కోసం స్వచ్ఛందంగా దాతలు ముందుకు రావడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, కో–ఆప్షన్ సభ్యులు పోతగోనిరామస్వామిగౌడ్, గుండ్లపల్లి నర్సిరెడ్డి, గూట్టం యాదమ్మ, పాఠశాల కో ఆప్షన్ సభ్యులు ముద్దం పరమేష్ గౌడ్,రవీందర్ గౌడ్, రమేష్ గౌడ్, పిన్నిటీ వెంకట్ రెడ్డి, ఎస్.జగన్ పాల్గొన్నారు.

## క్రీడాకారున్ని ప్రోత్సహించిన కృపాకర్



**సూర్యాపేట టౌన్ జూలై 19 మనం న్యూస్:** ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన ఉత్తేజ్‌కూమార్‌కు ఆటల నిర్వాహణ కొరకు రూ. 5116 ప్రోత్సహాన్ని జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు గండూరి కృపాకర్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కందిబండ ఉత్తేజ్‌కు ప్రోత్సహాన్ని అందజేశానని, గతంలోఉమ్మడి నల్లగొండ జిల్లాలో అండర్ 15, 17, 19లలో పాల్గొని ఎంజి యూనివర్సిటీ నుండి సౌత్ ఇంటర్ స్టేట్‌లో చదువులో రాణించాడని, ఇలాంటి క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్‌లో పట్టణంనుండి వివిధ క్రీడలకు చెందిన ఎంతో మంది క్రీడకారులను వెలికితీయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందిబండ ఉమమహేశ్వర్రావు, శ్రీనివాస్, రమేష్, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.